ప్రతిపక్షం
www.prathipaksham.in
జూబ్లీహిల్స్ ఎలక్షన్ స్పెషల్
శుక్రవారం 07.11.2025
Published From Hyderabad
@prathipaksham
prathipaksham tv telugu

జూబ్లీహిల్స్ ప్రజలు మార్పును తీసుకురావాలి

- మంత్రి కొండా సురేఖ

ప్రతిపక్షం, సిటి బ్యూరో, నవంబర్ 6 : జూబ్లీహిల్స్ ప్రజలు ఈసారి మార్పును తీసుకురావాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్ గూడ డివిజన్, వేంకటగిరి ప్రాంతంలో మంత్రి కొండ సురేఖ,మేయర్ గద్వాల విజయ లక్ష్మి , జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి వర్షా యాదవ్, రాష్ట్ర మహిళా నేతలు కాంగ్రెస్ పార్టీ తరఫున ఇంటింటి ప్రచారం చేస్తూ నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వర్షా యాదవ్ ప్రజలను కలసి నవీన్ యాదవ్ విజయం సాధింపజేయాలని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజలకు న్యాయం చేసే ప్రభుత్వం అని చెప్పారు. మహిళల అభివృద్ధి, యువతకు అవకాశాలు, వృద్ధులకు గౌరవభత్యం, విద్యార్థులకు ఉత్తమ విద్య ఇవన్నీ కాంగ్రెస్ పార్టీ ప్రాధాన్యతగా తీసుకుంటుందని ఆమె వివరించారు. మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ "నవీన్ యాదవ్ గారు సేవా తపన కలిగిన యువ నాయకుడు. ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే వ్యక్తి. జూబ్లీహిల్స్ ప్రజలు ఈసారి మార్పు తీసుకురావాలి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువత, స్థానిక నాయకులు.. కార్యకర్తలు.. తదితరులు పాల్గొన్నారు.